# ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే ఆయుధం




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 20 ఆగస్టు 2025 పేజీలు : 10


# మద్దూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు.

- పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి.
- నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.
- ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి
- రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా అందే విధంగా చూడాలి



- యూరియా పక్కదారి పట్టకుండా జాగ్రత వహించాలి
- జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి

జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా రైతులకు అవసరమైన మేరకు అందే విధంగా చూడాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి ఆదేశించారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యత
- ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



# మద్దూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి.

నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి.

ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి

రాబోయే గణేష్ ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి.

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిపిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు. మంగళవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ సిబ్బంది వివరాలు, పోలీసు శాఖ అందించిన కిట్ ఆర్టికల్స్ ను పరిశీలించి వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సిబంది నిర్వహిస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించి. సమస్యలు తెలుసుకొని సమాచారని సేకరించాలని, గణేష్ విగ్రహాల సమాచారాన్ని సేకరించి, వారు ఆన్లైన్ పోలీస్ పోర్టల్ లో అనుమతి పొందే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 24ఔ7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్, పోలీసు సిబంది ఉన్నారు.

# ప్రజలు భారీ వర్షాల వల్ల ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ఆగస్టు 19(ప్రజా జ్యోతి ప్రతినిధి) :**భారీ వర్షాల కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సూచించారు. మంగళవారం మనోపాడ్ మండలంలోని నారాయణపురం గ్రామంలో రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దాటడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ,అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి మట్టం మరింత పెరిగిన సందర్భంలో, ప్రజలు సురక్షితంగా గ్రామానికి చేరుకునేందుకు డైవర్షన్ రోడ్డు ఏర్పాట్లు చేసి,ఇతర మార్గం ద్వారా రాకపోకలు సులభం చేయాలని సూచించారు. అండర్‌పాస్ వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బంది ప్రమాదాల సంభవించకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ప్రజలు భారీ వర్షాల వల్ల ప్రమాదాల సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ జోషి,ఎస్.ఐ చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన పెద్ద మారూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చిన్నంబావి మండలం. ఆగస్టు19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం. పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి,నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమంతరావు,కల్వకోలు ఉషనయ్య, నరేందర్ గౌడ్, అతిథులుగా హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెళ్లయిన ప్రతి జంటకు రేషన్ కార్డు అందజేశామని తెలిపారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ముందుకు వెళుతుందని కాంగ్రెస్ అంటేనే ప్రజా పాలన అంటూ కొనియాడారు ఇవే కాకుండా ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు పథకాలు అద్భుతంగా కొనసాగుతున్నాయని తెలియజేశారు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ బి. శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సి. హనుమంతు రావు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి. నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ కల్వకోలు ఉషన్నయ్య రేషన్ డీలర్ మోహన్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ నరేందర్ గౌడ్ రేషన్ కార్డు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే ఆయుధం

- సజీవ చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యం ఫోటో
- ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మక కళ
- ఫోటో జర్నలిస్టులకు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపిన ఎస్పీ



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** చరిత్రను సజీవంగా నిలిపే ప్రత్యక్ష సాక్ష్యం ఫోటో అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని, విషయాన్ని ఒక ఫోటో ద్వారా చెప్పవచ్చు అన్నారు. చరిత్రను నమోదు చేయడానికి మన సంస్కృతీ సంప్రదాయాలను ముందుతరాల వారికి తెలుపడానికి ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయని వివరించారు. తరతరాల భావోద్వేగాలను, కథలను తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఒక శక్తి వంతమైన మాధ్యమమని చెప్పారు. గతకాలపు జ్ఞాపకాలను పదిలంగా అందించే ఫోటోలు తీపి గుర్తులుగా మిగిలి ఉంటాయని ఎస్పీ అన్నారు. ఫోటో జర్నలిజం నిజాన్ని కళ్లెదుట నిలిపే పదునైన ఆయుధం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఫోటో జర్నలిస్టులు రాము, బాలరాజు, నవీన రమేష్, యూసుఫ్, యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్ సింగ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

:డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు19:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని నిడ్జింత వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని, పాత ఇండ్లలో ఉండరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి,ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ తెలిపారు.ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్



లేదా 24ఐ7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సెప్టెంబర్ 13న పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కరణ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 19 ఆగస్టు ( ప్రజా జ్యోతి)** మంగళవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ అధికారులతో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ న్యాయమూర్తి జిల్లా అధికారులకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా , పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు గారు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు అన్ని కలిపి 6500 కేసులను టార్గెట్ గా అయన నిర్దేశించారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో



త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు పెండింగ్ ఉన్న కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. తదుపరి కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ శ్రీమతి వింధ్య నాయక్ గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 80 నుంచి 95 వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ అదాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి మనోజ్ కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాజాపూర్ మండలానికి. అధునాతన సాంకేతిక శిక్షణ కళాశాల

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి ఫలితం.రాజాపూర్ మండలంలో ఈద్గానిపల్లి లో ?45 కోట్లతో ఏర్పాటుకానున్న ఏటీసీ కళాశాల ఈద్గాన్ పల్లి గ్రామానికి కళకళ వరం ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషికి ఫలితం మండలప్రజలు, విద్యార్థులకృతజ్ఞతలు

**రాజాపూర్. ప్రజా జ్యోతి ఆగస్టు 18:** రాజాపూర్ కు శుభవార్త మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలో ?45 కోట్ల రూపాయల వ్యయంతో నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసి) కళాశాల మంజూరైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈకళాశాల మంజూరుకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కృషి ప్రధాన కారణమని స్థానిక ప్రజలు తెలిపారు. మండలంలో కొత్తగా



ఏర్పడుతున్న ఈ విద్యాసంస్థ వలన అనేక మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు కావడం జరిగింది. ఇప్పుడు ఏటీసికళాశాల మంజూరై విద్యావ్యవస్థ మెరుగు పడేందుకు. మండల ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్

సన్మానించిన తహసీల్దార్ కార్యాలయ రెవిన్యూ సిబ్బంది



**నారాయణపేట జిల్లా పరిధి ప్రజాజ్యోతి ఆగస్టు19:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల తహశీల్దార్ మహేష్ గౌడ్ ఉత్తమ ఉద్యోగ అవార్డు ను శుక్రవారం అందుకున్నారు. ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన ఉద్యోగులకు ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం ఆనవాయితీ గా వస్తుంది. మద్దూర్ రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందిన మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్ నారాయణపేట జిల్లాలో మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగ అవార్డును అందుకున్నారు. దీంతో తహసిల్దార్ కు, ఆర్ ఐ అమరేందర్ లు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు, జర్నలిస్టులు, తదితరులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# ఫోటోగ్రఫీ లేకుంటే సృష్టే లేదు

› సీనియర్ ఫోటోగ్రాఫర్స్

జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** ఫోటోగ్రఫీ లేకుంటే సృష్టే లేదని ఏ



ప్రయోగాలు చేయాలన్న.. అంతరిక్ష మండలానికి వెళ్లాలన్న ఫోటో కెమెరా నే కీలకమని అచ్చంపేట యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు చంద్రమౌళి, సయ్యద్ షఫీ, సయ్యద్ షకీల్, నారాయణ గౌడ్ కృష్ణ అధ్యక్షుడు గిరి మాట్లాడుతూ మహానుభావుడు లూయిస్ డాగేర్ కెమెరా ఈ సందర్భంగా గుర్తు చేశారు. లూయిస్ డాగేర్ కెమెరా సృష్టికర్త వల్లే నేడు ప్రపంచంలో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన కెమెరా కనుగొనడం వల్లే నేడు ప్రపంచంలో లక్షలాది కుటుంబాలు ఫోటోగ్రఫీ రంగంలో జీవనోపాధిని కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఒక ఫోటో ఎన్నో ఆహా భావాలకు నిదర్శనం అన్నారు.అంతకుముందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగాలూయిస్ డా గరే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్లు ఆస్పత్రిలో పండ్లతో పాటు స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, మధు, లక్ష్మణ్,సురేష్ ,అఖిల్, ప్రసాద్, ముని, ప్రశాంత్, అజ్జు, సైదులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవసరమైన మేరకు యూరియా అందే విధంగా చూడాలి

- యూరియా పక్కదారి పట్టకుండా జాగ్రత్త వహించాలి
- జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా రైతులకు అవసరమైన మేరకు అందే విధంగా చూడాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్, పోలీస్ శాఖ అధికారులతో యూరియా పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం 2500 మెట్రిక్ టన్నుల యూరియా, ఇతర కాంప్లెక్ ఎరువులు నిల్వ ఉన్నాయని, క్రమం తప్పకుండా యూరియా వస్తుంది కాబట్టి రైతులు అనవసరంగా ఆందోళన పడి అవసరానికి మించి కొనాల్సిన అవసరం లేదన్నారు. ముందుముందు యూరియా దొరకదనే ఆలోచనతో రైతులు ఎగబడి కొనాల్సిన అవసరం లేదని యూరియా ప్రతి వారం వస్తూనే ప్రస్తుతం ఉన్న అవసరం మేరకు మాత్రమే కొనుక్కునే విధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా క్రమం తప్పకుండా యూరియా కొంటున్న వారి వివరాలు వారికి అమ్ముతున్న వారి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. యూరియా రైతుల వ్యవసాయ సేద్యానికి తప్ప ఇతర అవసరాలకు ఎట్టి పరిస్థితుల్లోను తరలించడానికి వీలు లేదని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ యూరియా డీలర్ షాపులను, సొసైటి గోదాములు తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. బ్లాక్ మార్కెట్ పై టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డీఎస్పి వెంకటేశ్వరరావు, కోపరేటివ్ శాఖ అధికారి ప్రసాద్ రావు, ఏ డి ఏ లు, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, రవాణా శాఖ అధికారి మానస తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల కురుస్తున్న కారణంగా చుట్టుపక్కల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

డాక్టర్ ప్రతిభా భారతి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 19ఆగస్టు ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ అభంగాపూర్ తిరుమలపూర్ బండ గుండా గని మోనిబండ నేములపల్లి చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెరువులు కుంటలకు అలాగే చుట్టుపక్కల పరిసరాలకు శుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ ప్రతిభాభారతి. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన కోటకొండ ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాన్ని తెలియజేయాలని అన్నారు. ప్రజలకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాలని. వేడి నీరు తాగాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గర్భవతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఆశ వర్కర్లకు తెలియజేయాలని అన్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని పిల్లలకు గోరు వెచ్చటి నీళ్లు తాపించాలి అన్నారు. ఎక్కువగా జలుబు జ్వరం వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని సూచించారు. అందరం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

## వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సరళాసాగర్, రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫాన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపొర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ. చంద్రశేఖర్, ఈ . ఈ. జగన్మోహన్, తహాశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ డాగూర్ ను ఆదర్శంగా తీసుకోవాలి..

ఎమ్మెల్యే సతీమణి కవిత..



**దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి** ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ డాగూ ర్ ప్రతి ఒక్కరుఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత అన్నారు. మంగళవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్లో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రఫీ బృందం సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రఫీ యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని సుమారు 200 ఏళ్ల క్రితమే తెలుసుకొని ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను వాటి విలువలను తెలియజేసిన ఘనత ఆయనకే దక్కిందని ఆమె అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఫోటోగ్రఫీని ప్రపంచానికి పూర్తిగా తెలియజేసిన సందర్భంగా ప్రతి సంవత్సరము ఇది రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని బృందం సభ్యులు తెలిపారు. తదుపరి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫోటోగ్రఫీ బృందాము ఒక మెమొంటోను ఎమ్మెల్యే సతీమణికి అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఫంక్షన్ హాల్ అధినేత కల్వ నరేష్ కు ఫోటోగ్రఫీ బృందం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగన్న, మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి దేవస్థానం చైర్మన్ నరసింహ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫారుక్ అలీ, కొండ గోవర్ధన్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి చంద్రమౌళి రాఘవేందర్ కొన రాజశేఖర్, ఫోటోగ్రఫీ బృందం సభ్యులు బుచ్చన్న కుతుబ్, శాంతి నారాయణ రవి ఆంజనేయులు వెంకటేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**పెబ్బేరు ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో జరిగే పోచమ్మ బోనాలు మంగళవారం అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బోనాల సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుండి ఎంతో నిష్ఠ తో పూజ కార్యక్రమలు చేసి ఆడపడుచు లు వాటిని తీసుకొని అందరూ కలిసి ఊరేగింపు గా గ్రామ నాభి శిలా దాటి గ్రామ సమీపంలో పోచమ్మ గుడి వద్దకు తీసుకెళ్లి అమ్మ వారి మొక్కుబడి గా సమర్పించారు. ఈ బోనాలు వేడుకలు గ్రామస్తులు అంత కలిసి కుల మత భేదాలు లేకుండా ఎంతో కొలహం తో డప్పుల మధ్య ఆనందగా జరిపారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యత
- ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలనీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని ప్రవేట్ స్కూలు బస్సుల డ్రైవర్లకు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని ఎస్పీ పేర్కొన్నారు. పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలనీ, విద్యార్థులను ఎక్కించేటప్పుడు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలనీ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండనీ సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోవలన్నారు. మొదటగా ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక యంత్రం ఉంచుకోవాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా ప్రమాదం జరిగితే స్కూల్ యాజమాన్యం పైన కేసు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తులపై నమోదుచేయు కేసులు శిక్షలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఎస్సై సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది స్కూల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలే

ప్రజల ఆకలి తీర్చేందుకే ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**కల్వకుర్తి, ఆగష్టు 19 ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించలేదని ఎమ్మెల్యే జనంపల్లి రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్యే ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై మండల వ్యాప్తంగా మంజూరైన 163 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి అలిసిపోయారే తప్ప ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో ఉన్న రేషన్ కార్డులలో 1619 మంది సభ్యులను జత చేసినట్లు తెలిపారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని రేషన్ కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, పేద కుటుంబానికి భరోసా,భవిష్యత్తుకు ఆర్థిక బలం చేకూరుస్తుందని తెలిపారు. పేదల ఆకలి తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేసిందని విమర్శించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశంలో సన్నబియ్యం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. అలాగే మండల పరిధిలోని గుడిగాన్ పల్లి,మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొల్లాపూర్ సభ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊరుకొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులపై ప్రైవేటు సర్వే చేయించాలని ఆదేశించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మండల అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, ఎమ్మార్వో యూసుఫ్ ఆలీ, అధికారులు, ఊరుకొండ పేట దేవాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, దేవాలయం కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు పర్వత రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది

**కల్వకుర్తి, ఆగష్టు 19 ( ప్రజా జ్యోతి ) :** కల్వకుర్తి పట్టణంలోని పాత పురపాలక సంఘం కార్యాలయం ఆవరణ ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సంఘటన ను మంగళవారం ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని సంఘం అధ్యక్షుడు వీరుమళ్ళ వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలోని వివిధ కూడళ్ళలో ఉన్న మహనీయల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు. భారత స్వాతంత్రం ఉద్యమంలో గాంధీజీ ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందని, అలాంటి మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ యాద శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి రాజేష్, కోశాధికారి కార్యదర్శి రాఘవేందర్ సంఘం సభ్యులు బిల్లాకంటి వెంకటేశ్వర్లు, వాడకట్టు మధుసూదన్, పాలుట్ల జంగయ్య, నరేందర్, కూన శ్రీనివాసులు, గుండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి మృతి

యాజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల పసి పిల్లలా ప్రాణాలు గాలిలో



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 19:** ప్రవేట్ స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల నర్సరీ విద్యార్థి వీరేష్ మృతి.దళ రాష్ట్ర నాయకుడు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, శాంతినగర్ సరస్వతి స్కూలు యజమాన్య నిర్లక్ష్యం వల్లనే నర్సరీ విద్యార్థి వీరేష్ మృతి ఇటిక్యాల మండలం శనగ పల్లె గ్రామానికి చెందిన కుమ్మరి వీరేష్ నర్సరీ చదువుతున్న అబ్బాయి మంగళవారం సాయంత్రం శాంతినగర్ సరస్వతి స్కూలు బస్సు శాంతినగర్ నుండి శనగ పల్లెలో విద్యార్థులను విడిచి పెట్టడానికి వెళ్ళగా వీరేష్ విద్యార్థి బస్సు దగ్గరికి రావడం వలన బస్సు రివర్స్ తీసుకోవడం లో బస్సుకు క్లీనరు లేనందున బస్సు డ్రైవర్ చూసుకోకపోవడంతో వీరేష్ అనే విద్యార్థి మీద బస్సు వెళ్ళగా విద్యార్థి చనిపోవడం జరిగినది. సరస్వతి స్కూలు యజమాన్య నిర్లక్ష్యం వల్లనే క్లీనర్ లేనందున విద్యార్థి చనిపోవడానికి కారణము సరస్వతి స్కూల్ యజమానియమే కావున సరస్వతి స్కూలు యజమానంపై చర్య తీసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## దూర విద్యా అభ్యర్థులకు పరీక్షా సెంటర్ లను మార్పు చేయాలి

అలంపూర్ డివిజన్

**(ప్రజా జ్యోతి) ఆగస్టు 19:** దూర విద్యా విధానంలో డిగ్రీ చదువు కోసం కాకతీయ యూనివర్సిటీ వారు నుండి గద్వాల్ లో శ్రీ సత్యసాయి డిగ్రీ కాలేజ్, ఉండవెల్లి విశ్వ భారతి డిగ్రీ కాలేజ్ వారు అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి పరీక్ష ఫీజులు కట్టించుకున్నారు. గతంలో పరీక్ష కేంద్రాలను గద్వాల, మహబూబ్ నగర్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించేవారు. కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య విధానం వారు ఈనెల 22 నుండి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఇక్కడ ఉన్న అభ్యర్థులను ఇక్కడ సెంటర్ వేయకుండా జనగామకు సెంటర్ వేయడం జరిగింది. పరీక్ష రాసె అభ్యర్థులు వికలాంగులు,చంటి పిల్లలతో ఉన్నవారు ఉన్నారు. అంత దూరం వెళ్లి రాయడానికి ఇబ్బందిగా ఉన్నది కావున ఎక్కడైతే దూరవిద్య విద్య సెంటర్లు ఉన్నాయో అక్కడే పరీక్ష సెంటర్ నిర్వహించాలని అభ్యర్థులు, వికలాంగులు మహిళలు వేడుకుంటున్నారు. కావున దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అభ్యర్థులకు తగు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదు..!

- రెండు రోజుల్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి
- పిఎసిఎస్ లలో తగినంత యూరియా స్టాక్ ఉంది
- కొందరు కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు
- కేంద్ర ప్రభుత్వ వైఫల్యం ఉన్న రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ ఇబ్బంది లేకుండా చూస్తున్నాం..!
- ఎంపీ డా మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదనీ, రెండు రోజుల్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అవుతుందని కొందరు కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించారని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం యూరియా నిలువలపై వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా సరఫరా విషయంలో అన్నదాతలు ఎక్కడ ధైర్యపడవద్దని ఇప్పటివరకు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 78 పిఎసిఎస్ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని మరో రెండు రోజుల్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అవుతుందని మహబూబ్నగర్ డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి రెడ్డితో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చిస్తూనే ఉన్నారని డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రులు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కేంద్ర ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చి మనకు రానున్న 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే దిగుమతి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. కొందరు నాయకులు కావాలని యూరియా లేదని కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మకుండా యూరియా అవసరమున్న రైతన్నలు నేరుగా తనను ఆశ్రయించవచ్చునని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పిఎసిఎస్ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని ఎవరు ఎక్కడ ఇబ్బందులు పడకుండా కావలసినంత యూరియా తీసుకువచ్చునని ఆయన సూచించారు. పిఎసిఎస్ కేంద్రాలలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. యూరియా దిగుమతులపై ముఖ్యమంత్రి సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి చాలా సీరియస్ గా ఉన్నారని అన్నదాతలకు ఎక్కడ కొరత రాకుండా చూడాలని వారు ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నారని అని తెలిపారు. యూరియా కొరత ఉందని అన్నదాతలందరూ ఒకేసారి పిఎసిఎస్ ముందు బారులు ఇబ్బంది పడాల్సిన పనిలేదని యూరియా ఎక్కడ కొరతలేదని అవసరం ఉన్న రైతన్నలు వారి వారి అవసరాలకు తగ్గట్టుగా యూరియాను తీసుకు వెళ్ళవచ్చునని ఆయన సూచించారు.

# నర్వలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

దగ్యూరే గారిని స్మరించిన ఛాయాచిత్ర అసోసియేషన్ సభ్యులు



**నర్వ ఆగస్టు 19( ప్రజాజ్యోతి)** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో చాయాచిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వాన్ని మండల ఫోటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెమెరా ఆవిష్కర్త లూయిస్ జాకస్ మాండ్యే దగ్యూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాట్లాడిన ఛాయాచిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు గోకుల్ సింగ్ మాట్లాడుతూ. ."ఫోటోగ్రఫీ అంటే కేవలం ఫోటో తీయడమే కాదు ఇది ఒక కళ, ఒక జీవన విధానం. మనం చూసిన క్షణం, భావోద్వేగం, ఆనందం, దుఃఖం ఏది అయినా ఫోటో రూపంలో శాశ్వతంగా నిలిపేస్తుంది. గత చరిత్రను గుర్తుచేస్తుంది అలాంటి అద్భుతమైన ఆవిష్కరణ చేసిన దగ్యూరే ఎప్పటికీ గుర్తుండిపోతారు" అన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, రవీందర్ సింగ్, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు."ఇప్పటి డిజిటల్ యుగంలో ఫోటోలు కేవలం జ్ఞాపకాలే కాదు, చరిత్రను, నిజాన్ని, సాక్ష్యాన్ని నిలబెట్టే సాధనంగా మారాయి. జర్నలిజం, సినిమా, సోషల్ మీడియాప రంగం చూసినా ఫోటోగ్రఫీ ప్రాధాన్యత ఎంత ఉన్నదో చెప్పలేం" అని అన్నారు.తరువాత స్థానిక ఫోటోగ్రాఫర్లు దగ్యూరే చిత్రపటానికి పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రతినిధులు ఫోటోగ్రఫీ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలు, కొత్తగా వస్తున్న అవకాశాలపై చర్చించుకున్నారు.చివరగా, సభ్యులందరూ ఒకే స్వరంతో "ఫోటోగ్రాఫర్లకు సరైన గుర్తింపు రావాలి, వారికి ప్రభుత్వ సహాయం అందాలి" అని కోరారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** గ్లోబల్ ఆక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్ నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మంగళవారం ఉదయం వారి నివాసంలో శాలువాతో విలేకరులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపోర్టర్స్ కాటేపాగ హుస్సేన్, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గంధం రవికుమార్, ఎం కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం రవికుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సమాజ సేవ, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం, దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సామాజిక సేవ, ప్రజల శ్రేయస్సు విభాగంలో సతీష్ యాదవ్ ను ఎంపిక వనపర్తి జిల్లాకు గర్వించదగ్గ విషయమన్నారు. తనకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి పట్టణ, జిల్లా ప్రజానీకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఇది రాబోవు కాలంలో వనపర్తి జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగపడుతుందని సతీష్ యాదవ్ అన్నారు.

## ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థి మృతి

యజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల పసి పిల్లల ప్రాణాలు గాలిలో



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 19:** ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల నర్సరీ విద్యార్థి వీరేష్ మృతి.దళ రాష్ట్ర నాయకుడు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, శాంతినగర్ సరస్వతి స్కూలు యజమాన్య నిర్లక్ష్యం వల్లనే నర్సరీ విద్యార్థి వీరేష్ మృతి ఇటిక్యాల మండలం శనగ పల్లె గ్రామానికి చెందిన కుమ్మరి వీరేష్ నర్సరీ చదువుతున్న అబ్బాయి మంగళవారం సాయంత్రం శాంతినగర్ సరస్వతి స్కూలు బస్సు శాంతినగర్ నుండి శనగ పల్లెలో విద్యార్థులను విడిచి పెట్టడానికి వెళ్ళగా వీరేష్ విద్యార్థి బస్సు దగ్గరికి రావడం వలన బస్సు రివర్స్ తీసుకోవడం లో బస్సుకు క్లీనరు లేనందున బస్సు డ్రైవర్ చూసుకోకపోవడంతో వీరేష్ అనే విద్యార్థి మీద బస్సు వెళ్ళగా విద్యార్థి చనిపోవడం జరిగినది. సరస్వతి స్కూలు యజమాన్య నిర్లక్ష్యం వల్లనే క్లీనర్ లేనందున విద్యార్థి చనిపోవడానికి కారణము సరస్వతి స్కూల్ యజమానియమే కావున సరస్వతి స్కూలు యజమానంపై చర్య తీసుకొని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# పల్లెల్లో బోనాల సందడి





గ్రామ దేవత సుంకులమ్మ బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో గూడెం, వెల్లటూరు, వెలగొండ వివిధ గ్రామాలలో బోనాల పండుగ అంగ రంగ వైభవంగా జరిగాయి

బోనాలతో సుంకులమ్మ గుడి వద్దకు వస్తున్న మహిళలు

డప్పు చప్పుళ్లతో తరలివచ్చిన మహిళలు

**చిన్నంబావి మండలం. ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని గూడెం, వెల్లటూరు, వెలగొండ గ్రామాల్లో మంగళవారం సుంకులమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది.



భక్తిశ్రద్ధలతో మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం స్నానమాచరించి మహిళలు బోనం కుండల్లో నైవేద్యం వండారు. శుభసూచకమైన పసుపు, కుంకుమ, వేపాకులతో బోనాలను అందంగా అలంకరించి నెత్తిన ఎత్తుకుని ఊరంతా ఊరేగారు. డప్పుల చప్పుళ్లతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనం కుండల్లో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించిన భక్తులు “వర్షాలు సమృద్ధిగా కురవాలి, పంటలు బాగా పండాలని, గ్రామస్తులు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలి” అని మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. కోళ్ళు , పొట్టేళ్లతో అమ్మవారి మొక్కను చెల్లించుకున్నారు గ్రామాలలో పండుగ వాతావరణంతో. కళకళలాడాయి. సంప్రదాయబద్ధంగా, సామూహికంగా జరుపుకున్న ఈ ఉత్సవం పల్లెల్లో నిజమైన జాతర వాతావరణాన్ని తీసుకొచ్చింది. గ్రామస్తులందరి హృదయాల్లో భక్తి, ముఖాల్లో ఆనందం నిండిపోయింది.

## విజయవంతమైన మండల స్థాయి బోధనాభ్యాస సామాగ్రి మేళ



**నర్వ ఆగస్టు 19(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల స్థాయిలో మేళా కార్యక్రమాన్ని మంగళవారం పాతర చెడు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాభివృద్ధిపై పలు అంశాలను చర్చించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మండలంలో నా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను ఎలా బోధించాలని అంశాలపై అవగాహన కల్పించుకున్నారు, ఈ కార్యక్రమాలలో రాంరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్య లక్ష్మి, మధుసూదన్ ప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, సంజన్న,నారాయణ రెడ్డి, రాములు, అధ్యక్షులు వెంకటేష్, లు కృష్ణయ్య, రాఘవరెడ్డి, వేణుగోపాల్, జనార్దన్, నరేష్, దామోదర్ రెడ్డి, పద్మాలత, మాన్యమ్మ,నర్సిములు పాల్గొన్నారు

# జనరిక్ మందుల ప్రమోషన్‌కై చర్యలు తీసుకోవాలి

**జనరిక్ మందులు వ్రాయని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి**

**గ్రీవెన్స్ లో హనుమకొండ కలెక్టర్ కు పిర్యాదు చేసిన తెలంగాణ హాస్పిటల్స్, పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి**

ప్రజా ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మందుల వినియోగం, ప్రజా ఆరోగ్యం, డాక్టర్ల పనితీరుపై శ్రద్ధ తీసుకోవడం లేదని, జనరిక్ మందులు వ్రాయడం, ఇతర ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ లను అమలు చేయాలని తెలంగాణ హాస్పిటల్స్ - పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బి. సతీష్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంయుక్తంగా హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఇచ్చిన పిర్యాదులో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2011 లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నంబర్ 54, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2016 లో జారీ చేసిన అతిసాదారణమైన నోటిఫికేషన్ పార్ట్ 3, సెక్షన్ 4 ప్రకారం మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ అయిన ప్రతి డాక్టర్ వారు వ్రాసే మందులను జనరిక్ పేర్లతో మాత్రమే వ్రాయాలని నిబంధన ఉన్నప్పటికీ చాలా మంది డాక్టర్లు వ్రాయడం లేదని ఆ పిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్దంగా ప్రవర్తించే డాక్టర్లపై, హాస్పిటల్స్ పై వృత్తిపరమైన చెడు ప్రవర్తనకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలతో పాటు, అపరాధ రుసుము వేసి చర్యలు తీసుకునే అధికారం ఉన్నతాధికారులకు ఉందని నిబంధనలు ఉన్నపటికీ అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఎంసిఐ నిబంధనల ప్రకారం వివిధ



ప్రజా ఆరోగ్య సమస్యలు, జనరిక్ మందుల వినియోగం కోసం ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అమలు తీరుపై సమీక్ష జరపడం కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ హోదాలో జిల్లా స్థాయి కమిటీ (డి ఎల్ సి) నియమించాలని సూచనలు ఉన్నపటికీ అలాంటి కమిటీ నియమించలేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెంటనే పేరెంట్స్, అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఫార్మసీ కంపెనీలతో కుమ్ముక్కైన డాక్టర్ల దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎఫ్ నాయకులు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ లు పాల్గొన్నారు.